


ఈ ప్రపంచంలో 'లకీ ఫెలోస్' చాలా కొద్ది సంఖ్యలో వుంటారు. వాళ్ళకి కోరికలుండవు అవి పుట్టగానే యిట్టే నెరవేరి పోతుంటాయి.

సోమసుందర్రావు సినిమా తియ్యాలనుకున్నాడు అది అనుకున్న అయిదారు రోజులకి వాళ్ల నాన్న పోయాడు. తరవాత బెంగతో వాళ్లమ్మ కూడా పోయింది. ఇద్దరి కర్మ కాండ బ్రహ్మాండంగా జరిపించేశాడు. దిన వారాల కొచ్చిన చుట్టాలంతా పిల్లనిస్తాం చేసుకోమన్నారు; అతనికి కాదు — మూల మూలుగుతున్న ఆస్తికి. అందర్నీ చేసుకుంటానన్నాడు. తరవాత ఉత్తరాలొచ్చాయి. సమాధానం రాయలేదు. అతనికి తెలుసు; తనకోసం వయసొచ్చిన కన్యలు (సినిమాల్లో) చాలామంది వెయిట్ చేస్తున్నారు. వాళ్లకి అన్యాయం చెయ్యదలుచుకోలేదు.

వెంటనే ఆస్తి ఏమూల ఎంతెంత వుందో కాగితంమీద రాసి టేబుల్ మీద పెట్టమన్నాడు గుమాస్తాతో. వెళ్లి ఒకసారి చూసుకొచ్చాడు కూడాను. గోడలు పగుళ్లిచ్చి, శిథిలావస్థలో వున్న ఇళ్లు నాలుగయిదు కనిపించాయి అమ్మేసి రెండు లక్షలు ట్రంకు పెట్టిలో పెట్టుకొని మద్రాసులో మకాం వేశాడు, పెద్ద హోటల్ చూసుకొని.

స్టూడియోల ప్రదక్షిణం

రెండు మూడు రోజులు స్టూడియోలన్నీ తిరిగి చూశాడు అప్పుడే బయట ప్రపంచాన్ని చూస్తున్న బాల బుద్ధుడిలా. పట్టపగలే కళ్లు కనిపించని గుడ్డివాళ్లను చూసి జాలి పడ్డాడు. పొంటినిండా గుడ్డలేక అల్లాడిపోయే కన్యాస్త్రీలను చూసి నిట్టూర్చాడు. భోజనం మానేసి కుళ్లను మాత్రమే తినే బీవచ్చవాళ్ని చూసి నీరయిపోయాడు. మసి బొగ్గులాంటి నల్లడబ్బుతో ఆకలి తీరక అలమటించే కొందరు గొప్పవాళ్ల హాహాకారాలు విని తల్లడిల్లి పోయాడు. వీళ్ళ ఆకలికి పాపి కొండలు, పడమటి కనుమలు మరమరాలు, హిమగిరులు ఐస్ క్రీం, అగ్నిపర్వతాలు ఆమ్లెట్లు. సప్త సముద్రాలు బాదం ఖీర్ అనుకున్నాడు. వెంటనే జ్ఞానోదయం చేసుకున్నాడు. సినిమాతీసి రెండులక్షలు వీళ్ళకి తగలేసే కన్నా తల్లితండ్రుల పేరిట అన్నదానాలు చెయ్యడం పుణ్యప్రదం అని నిర్ణయించుకున్నాడు.

కొత్త విషయాసక్తి

ఇంతలో అతనికొక సెకెండ్‌థాట్ వచ్చింది. ఇక్కడ కొంతమంది గొప్పవాళ్ళదగ్గర పనిచేసి కొత్త విషయాలు నేర్చుకుందామనుకున్నాడు. సుందర్రావు 'లకీఫెలో' కాబట్టి అతని కోరిక వెంటనే నెరవేరింది. వాళ్ళనాన్నగారి స్నేహితుడు ఒకానొక రెడ్డిగారి రికమండేషన్ లెటరుతో ఒక గొప్ప దర్శకుడి దగ్గర అసిస్టెంట్‌గా చేరిపోయాడు.

ఆయనంటే అతనికి చాలా అభిమానం. అతనికి సీనియర్స్ మరోయిద్దరు అసిస్టెంట్స్ వున్నారు ఆయనదగ్గర. రోజూ షూటింగ్... కొత్త వాతావరణం...అన్నీ కొత్త పరిచయాలు అంతా బాగుందనుకున్నాడు సుందర్రావు.

ఒకరోజు సెట్లో చాలాసేపటివరకూ ఒక ఆర్టిస్టుగారు రాలేదు. ఆయన తప్ప మిగిలిన వాళ్లంతా వచ్చారు.

"ఎందుకు రాలేదండీ" అనడిగాడు సుందర్రావు.

"ఆర్టిస్టుగారు పన్నెండింటికి గాని నిద్రనించి లేవరు." సమాధానం చెప్పాడు సీనియర్ అసిస్టెంట్ వెంకటేశ్వర్రావు.

"అటువంటప్పుడు మనం ఎందుకు ఉదయాన్నే కాకులరుస్తున్నప్పుడు రావటం?"

"అటువంటి ప్రశ్నలడక్కూడదు ఇది మన తలరాత" మందలించాడు.

సుందర్రావు కాసేపు అటూ యిటూ తిరిగి కునికిపాట్లు పడుతున్న దర్శకుడి దగ్గరికెళ్లాడు, కొన్ని ప్రశ్నలడగాలనే వాంఛతో.

'అభిమాన రచయిత'

"సార్ మీ అభిమాన రచయిత ఎవరండి ?" సవినయంగా అడిగాడు.

అదిరిపడ్డాడు దర్శకుడు. సమీప కాలంలో సరులెవ్వరూ యిటువంటి ప్రశ్న అడగలేదు. చివరికి "షేక్స్‌పియర్" అని తేల్చేశాడు

"ఆయన కామెడీస్ అంటే యిష్టమా, లేక ట్రాజెడీసా ?" మరో ప్రశ్న.

"ఎప్పుడో కాలేజీలో చదివాను. తరువాత ఎక్కడా తగల్లేదు. అందులో నేను జువాలజీ స్టూడెంటుని."

జీవరాసుల్లో మనుషులగురించి మాత్రమే తెలీదన్నట్లుంది.

"షా గురించి మీ అభిప్రాయం ?"

"ఓహో ఆయన మన మద్రాసు చాలాసార్లు వచ్చారు. రెండు మూడు సార్లు మన ఇంటికి వచ్చారు. ఆంధ్రామీల్స్ బాగా లైక్ చేశారు. ఆయన సినిమాకు చేసిన సేవ అంతా యింతా కాదు..."

"మాస్టారూ..." గడ్డకట్టుకుపోయాడు సుందర్రావు. తను అడుగుతున్నది చందూ

లాల్ షా గురించికాదని ఎలా చెప్పాలో అర్థం కాలేదు షాక్‌నుంచే కాస్త తేరుకొని "సాకీ కథలేమయినా చదివారా సార్?" అనడిగాడు.

"ఉమార్‌ఖయ్యాం సాకీ బాలే ఫస్టు నేనేనోయ్ తెలుగులో తీసింది." సగర్వంగా వుంది ఆయన సమాధానం.

ఇంతలో ఒక, లేడీ ఆర్టిస్ట్ రాగానే టాపిక్ మారిపోయింది.

రెండురోజులు మళ్ళీ షూటింగ్ జరిగింది దాంతో సెట్ పూర్తయింది ఈ లోగాఅతని బుర్రలో కొన్ని కొత్త ప్రశ్నలుదయించాయి సినిమాగురించి. తెలుసుకోవాలని డైరెక్టర్ గారి ఇంటికెళ్ళాడు. శ్రీమతి డైరెక్టర్ క్షార గాయలు తెచ్చిపెట్టమంది కాస్త బాధపడినా తప్పు లేదనుకున్నాడు.

ఆ రోజు ఆదివారం. 'ఉపహార్' అనే కొత్త హిందీపిక్చర్ వచ్చింది. "తెలుగులో తీద్దాం పని కొస్తే చూద్దాం పద" అన్నారు డెరెక్టర్‌గారు.

అంతా వెళ్ళారు. సీనియర్ అసిస్టెంట్లు ఇద్దరు, కెమేరామన్‌గారు కూడా వచ్చారు.

వాల్‌పోస్టర్ మీద జయబాధురీ బొమ్మ చూసి అందరూ ఆగారు.

"మాస్టారూ పక్కన ఆ గడ్డమాయన కొత్త ఆర్టిస్టులా వున్నాడు కదండీ......?" అన్నాడు కెమేరామన్‌గారు.

"ఎవరో అశోక్‌కుమార్‌లా గున్నాడు కదండీ !" డైరెక్టర్‌గారి స్టేట్‌మెంట్!

కాని అది రవీంద్రనాథ్ ఠాగూరు బొమ్మ అని, ఆ చిత్రం తాలూకు కథ ఆయన సాహిత్యం నుంచి తీసుకోబడిందని వాళ్లకు తెలియదు

"టాగోర్‌దండి" అన్నాడు సుందర్రావు

"కుర్రాయన భలేవాడండి షర్మిలా టాగూరు మొగవాడనుకుంటున్నాడు" పకపకా నవ్వాడు కెమేరామన్‌గారు

"గీతాంజలి టాగూరండీ బాబు" రోషంగా అన్నాడు, సుందర్రావు

ఈలోగా కాస్త లేటుగా అర్థమైనట్టుంది డైరెక్టర్‌గారికి ఆయన మొహం కందగడ్డలా ఎర్రబడింది

ఇంకేదో అనబోయాడు సుందర్రావు కాని సీనియర్ అసిస్టెంటు అతన్ని వెనక నుంచి లాగేశాడు

ఆరాత్రి తలనొప్పితో అతని బుర్ర బద్దలయ్యే సూచనలు కనిపించాయి ఉదయం తిన్నగా డైరెక్టర్‌గార్కి దగ్గరికెళ్ళి "సార్ నేను పని మానేస్తానండీ" అన్నాడు.

కాసేపు దెబ్బతిన్న లేడిపిల్లలా చూశాడు "ఆమాట నేనే అందామనుకున్నా నిజంగా నువ్వు యింటెలిజెంట్ ఫెలోవి" అన్నారు డైరెక్టర్.

బయటికి వస్తుండగా వెంకటేశ్వర్రావు కనిపించాడు విషయం చెప్పాడు సుందర్రావు విని కాసేపు నిట్టూర్చి "మీతో మాట్లాడాలి రండి" అన్నాడు సీనియర్ హోదాతో.

## గొప్పతనం అంటే?

ఇద్దరూ కాఫీ బార్‌లో కూర్చున్నారు. కాఫీ సిప్ చెయ్యకుండా అన్నాడు వెంకటేశ్వర్రావు "సుందర్రావ్. నువ్వు గొప్పవాడివే, కాదనడంలేదు కాని ఇక్కడున్న వాళ్లంతా వెధవలనుకోవద్దు. మన డైరెక్టర్‌గారు, నేను ఇంకా చాలామంది చవటలం కాదు. ఒకప్పుడు మాకూ తెలివితేటలుండేవి. మేమూ సాహిత్యం చదివే వాళ్లం. కాని ఇక్కడున్న సమాజం మమ్మల్ని చవటలకింద మార్చేసింది."

ఒక్క క్షణం గుక్కతిప్పుకున్నాడు వెంకటేశ్వర్రావు. సుందర్రావు నవ్వాపుకోలేక పోయాడు.

"నవ్వకు. ఇక్కడ ఈ యిండస్ట్రీలో ఇది నా సొంత ఐడియా అని చెబితే ఏ ఒక్కడూ ఖాతరు చెయ్యడు. కాపీ ఐడియా కావాలి. అంటే ఏ హిందీ సినిమా నుంచో, ఇంగ్లీషు సినిమా నుంచో కాపీ అని చెప్తే-అది నీ స్వంతం అయినా-వెంటనే తీసుకుంటారు: అదీ తరచుగా యిస్తుండాలి. నువ్వు తెలివిగల వాడివని నీ పక్కవాడు తెలుసుకున్నాడనుకో వెంటనే నీ గుండు గీకి, సున్నం రాసేస్తాడు. కాబట్టి నువ్వు వెధవలా, ఒక జోకర్‌లా నటిస్తే నువ్వు ప్రమాదం లేని మనిషివని చావకుండా యింత గంజిపోస్తాడు నీ కొక సంగతి చెబుతాను. నేను ఎమ్. ఏ చదువుకున్నాను ఇరవైఏళ్లనుంచే "రాట్" అవుతున్నాను. ఇప్పటికొక చేతగాని వెధవలా మిగిలిపోయాను."

"మరి పైకి రావటానికి ఏం చెయ్యాలి మాస్టారూ ?"

"అది నాకు తెలుసు. ఆపని చెయ్యడం నావల్లకాదు. నీకూ చెప్పను."

"చెప్పండి మాస్టారూ." ప్రాధేయపడ్డాడు

"నానోట బూతులు రావుకాని చెబుతాను. నువ్వు యీ సినిమా ప్రపంచంలో గొప్పవాడివి కావాలంటే నీకు "అండ" అయినా వుండాలి, లేదా "ముండ" అయినా వుండాలి"

పూర్తిగా అర్థంకాలేదు

"అయినవాళ్లు వుంటే ఏదో ఒకదారి



"నేనురా బాబూ ! ధ్రికిగాణ్ణి !"
"సూట్‌లో, మాక్స్ ఫాక్టర్ మేకప్‌లో, శవలాన్ సెంటుతో మనిషి 'ఖిమ్మర్ చెక్స్‌లా' వుంటే గుర్తుపట్టలేకపోయా !"




'చూడమ్మాయ్! నీ డ్రెస్ చూస్తే నా సెన్సార్‌బోర్డ్ సభ్యత్వం పోయేలాగుంది. కాస్త మారుస్తావూ!''

చూపిస్తారు. లేదా పైన చెప్పిన రెండోది వుంటే దాన్ని వాళ్లకూ ... ''

అతని మొహం తెల్లగా పాలిపోయింది. లేచి వెళ్లిపోయాడు.

కాఫీతాగి బైటికొస్తుండగా వెనకనుంచి ''ఒరేయ్ సుందరం'' అనే గొంతు వినిపించింది. రక్కున ఆగిపోయాడు. అంత త్వరగా తన పేరు మద్రాసులో పాప్యులర్ అవుతుందనుకోలేదు.

పాప్యులర్ ఫ్రెండ్స్

ఆ గొంతు ఒక పాప్యులర్ ఫ్రెండ్‌గారిది. వాడు తనకి స్కూల్లో సీనియర్, కాలేజీలో జూనియర్. పేరు చక్రధరరావు. పేరుకు తగినట్టు పరీక్షల్లో చక్రాలే వస్తుండేవి.

''ఏరా ఎప్పుడొచ్చావ్... ఏదన్నా సినిమా తియ్యాలని ప్రయత్నమా ? '' రాంబాణం లాంటి ప్రశ్న

సుందర్రావు తబ్బిబ్బయ్యాడు.

''మీ నాన్న పోయాడని విన్నాను ''

నాన్నలు పోయినవాళ్లంతా సినిమా తీస్తారేమో అనుకున్నాడు.

''నిజం చెప్పరా సినిమా తీద్దామనేగా మద్రాసు వచ్చింది ?''

''లేదురా...వూరికే మద్రాసు చూసిపోదామని వచ్చాను నువ్వేం చేస్తున్నావ్?''అన్నాడు నిరసంగా.

''అయిదారేళ్ళ నుంచి యిక్కడే వున్నా, సినిమా తీస్తూ.''

''ఎంత తగలెట్టావ్ ?''

సమాధానం చెప్పలేదు. ఇద్దరూ అలా నడుస్తూ చాలా దూరం వచ్చారు. నడకలోనే స్టడీ చేస్తున్నాడు సుందర్రావుని. పార్కు బెంచీ కనిపించగానే కూర్చున్నారు.

''సిగరెట్ యివ్వరా'' అన్నాడు చక్రధరరావు పరధ్యానంగా.

''ఎన్ని సిగరెట్లు కాదురా తగలెట్టింది, డబ్బెంత అంటున్నా?'' సుందర్రావు విసుక్కుంటూ సిగరెట్ యిచ్చాడు.

''లక్ష సంపాయించాన్రా. మొన్నే మా అత్తవారి వూళ్ళో ఇల్లు కొన్నా,'' అగ్గిపెట్టె సుందర్రావు జేబునుంచి తనే తీసుకున్నాడు.

'అన్నీ కోతలే' అనుకున్నాడు సుందర్రావు.

''ఎంతవరకొచ్చిందిరా సినిమా మరి'' అనడిగాడు చక్రిగాడి నోట్లోంచి వస్తున్న చక్రాలు చూస్తూ.

''అయిదారురీళ్లు తీశాను...మూవీకాదు, స్టిల్సు. అది సరేకాని నాకు సరిగ్గా నీలాంటి వాడే కావాలి. నీతో చాలా పనుంది పద నీ రూముకి'' అంటూ అతని హోటల్‌కి లాక్కొచ్చేశాడు.

''ఎంత డబ్బుందిరా ?''

రెండు లక్షలంటే మింగేస్తాడని ''రెండు వేలేరా బాబూ'' అన్నాడు.

''తీసి చొక్కాజేబులో పెట్టుకో. నే నడిగినప్పుడల్లా వందరూపాయలు యిచ్చేస్తుండాలి. చిల్లరా గిల్లరా తిరిగి తీసుకోరాదు. కిళ్లీ కొన్నాసరే.'' ఆర్డర్ పారేశాడు.

అర్థమయింది తన డబ్బు కర్పూరంలా వెలిగించేస్తాడన్న మాట. ''నేనేమన్నా బకరాగాణ్ణి అనుకున్నావట్రా ''

''బకరాగా'డివి నువ్వు కాదురా. 'బకరా' లక్షలు యిక్కడే వున్నాయి... ఈ మద్రాసులోనే వున్నాయి. లక్ష సంపాయించినవాణ్ణిరా. నిన్నూ లక్షాధికారిని చేస్తా నిమిషాల మీద'' మరో సిగరెట్ అడక్కుండా తీసుకొని వెలిగించి ఆకాశంలోకి చూశాడు.

సుందరావు ముసుగుతన్ని పడుకున్నాడు. చక్రిగాడి కళ్లు ట్రంకుపెట్టిమీద నిలిచాయి

''ముందా ట్రంకుపెట్టి తీసి అవతల పారెయ్యి. యీ హోటల్‌కే అవమానం.''

''పోనీ బాత్‌రూంలో పెడ్తాలే.''

''ఛస్. బాత్‌రూం చిన్నబుచ్చుకుంటుంది.'' దాన్ని బయట పారెయ్యబోయాడు.

సుందర్రావు ప్రాణం లేచిపోయింది. రెండు లక్షలుపెట్టె అది. ''అరేయ్, నువ్వు ముందు బయటికిపోరా. నాకో సినిమా వద్దూ పాడూ వద్దూ.'' అన్నాడు మళ్లీ ముసుగుతన్ని.

''నీ కొద్దురా బాబు, నాకు కావాలి. ఈ సంవత్సరం మరో లక్ష సంపాయించుకోవాలి. నీ పెట్టుబడి నాకవసరంలేదు నాతో వుండు. అంతే! జీవితానుభవం సంపాయించు.''

చక్రిగాడు తుర్రుమని చెక్కేశాడు, పాయింత్రం వస్తానంటూ.

పాయింత్రం అతగాణ్ణిచూసి అదిరిపడి లేచాడు. ''ఎవరు కావాలండీ ?''

''నేనురా బాబు చక్రిగాణ్ణి.'' సూటులో, మాక్స్ ఫాక్టర్ మేకప్‌లో, రెవలాన్ సెంటుతో మనిషి 'మిస్టర్ చెక్స్'లా వున్నాడు.

''నేను నీకు ద్రోహం చెయ్యనురా. నన్నొక వారం రోజులు నీతో వుండనీ. అన్నీ ప్లాను వేసుకొచ్చా...చెప్పానుగా నయాపైసా పెట్టుబడి వద్దు. జేబులో మాత్రం రెండు వేలు పెట్టుకో...అంతే...!''

అతనుడబ్బుతీసి జేబులో పెట్టేలోగా నాలుగయిదు ఫోన్లు కొట్టేశాడు. ఒకణ్ణి ఇంపాలా తీసుకు రమ్మన్నాడు హిందీలో. మరొకణ్ణి బ్లాక్ డాగ్ విస్కీ పంపించమన్నాడు అరవంలో. తరవాత డిన్నర్ పెద్ద పాష్ హోటల్‌లో ఎరేంజ్ చెయ్యమన్నాడు. డిన్నర్ కాగానే టూ లాక్స్ ఫైనాన్స్ రెడీ అన్నాడు...ఇంకొకణ్ణి తెలుగులో ప్రస్తుతం తీరుబడి లేదు వారంరోజులాగి కలుసుకుంటానన్నాడు. అంతా నిమిషాలమీద జరిగిపోయింది.


మరో పదినిమిషాలకి నల్లకుక్క విస్కీ వచ్చింది.

''తాగరా''అన్నాడు, చక్రి.

''మా నాన్నగారి ఆత్మ'' నిజంగా అతని హృదయంనుంచే వచ్చింది ఆ మాట.

''మాట్లాడుతున్నప్పుడు నోట్లోంచి విస్కీ కంపు కొట్టకపోతే ఇక్కడ ఈ ఇండస్ట్రీలో వాల్యూ లేదురా; కానీ...'' అన్నాడు. అది మొదటి పాఠం లాగుంది.

( ఇంకా వుంది )




*[గత సంచిక తరువాయి]*

రెండు మూడు రౌండ్లు అయినాయి. "ఒరేయ్ నేను నీ గుండు గీకి నామాలు పెట్టి పంపిస్తానుకున్నావు కదరా." కళ్ళు పెద్దవి చేశాడు చక్రి, నవ్వుతూ.

"అవున్రా." రూఢిగా సమాధానం చెప్పాడు.

"పూర్ ఫెలో. అయిన వాడివి. నీకొక చెల్లెలు పుట్టివుంటే నేను చేసుకోవలసిన వాణ్ణి; నీ కన్యాయం చేస్తానట్రా. బకరాగాడివి నువ్వు కాదురా, బకరాలు ఇక్కడే వున్నాయి."

అవునన్నట్లు బయట ఒక గొప్ప కారు తాలూకు హారన్ 'కయ్యి' మంది.

"చూశావా, ఇంపాలాకార్ రెడీ. పెట్రోల్ కూడా వాడే పోస్తాడు." మళ్ళీ అదే నవ్వు, సముద్రగుప్తుడు అశ్వమేధయాగం చేసినప్పుడు నవ్విన నవ్వు అది!

"పెట్రోలెందుకు పోస్తాడ్రా..."

"బకరాగాడురా.... ఇందాక మాట్లాడానేవాడే! ఒక చెత్త కలర్ చిత్రాన్ని డబ్బింగు చేస్తున్నాడు హిందీలోకి. ఫైనాన్స్ రెండు లక్షలు కావాలి. యిప్పిస్తున్నాను."

"నీ ఇల్లమ్మేసి యిస్తున్నావా?" శంక వేశాడు.

"ఛా.... అపశకునం పలక్కు. నువ్వు యిస్తున్నావ్."

"నేనా ?!" అదిరిపడ్డాడు.

"నువ్వెందుకిస్తావ్: ఇవ్వవు... అసలుకథ ఏమనగా... మన రెండు లక్షలు అనే చేపను మింగాలని వచ్చే మరో చేప గాలానికి తగులుకుంటుంది, సింపుల్‌గా"

సుందర్రావు తెల్లబోయాడు. ఏదో చెప్పేలోగా హిందీసినిమా హీరోలాంటి వ్యక్తి లోపలికొచ్చాడు.

వాళ్ళిద్దరూ చాలాసేపు హిందీలో మాట్లాడుకున్నారు అవతలి కెళ్ళి. మధ్యమధ్య చక్రిగాడు వాణ్ణి కోప్పడుతున్నాడు. మళ్ళీ నవ్విస్తున్నాడు. చివరికి సుందర్రావు దగ్గరి కొచ్చి కరచాలనంచేసి జేబులోంచి కనిపించే నోట్లకేసి చూశాడు.

"మీరు మిస్టర్‌దాస్" ఆయన దగ్గర్నుంచి విస్కీకంపు "విగరస్"గా వస్తోంది.

"దేవదాసా...?" అనడిగాడు సుందర్రావు.

"కాదు కృష్ణదాసు: అంటే కిషన్‌దాస్"

ఆనందంగా మరోసారి కరచాలనం చేసి వెళ్ళిపోయాడు కిషన్‌దాస్.

"మరి యూ విస్కీ పంపించిందెవరు ?"

"వాడొక అరవ సినిమావాడు. పూర్వం ఒక పెద్ద హోటల్‌లో బాయ్‌గా పనిచేసి ఖాళీ బీర్ సీసాలమ్మి వేలు గడించాడు. తరువాత బ్లాక్‌లో సినిమా వాళ్ళకి విస్కీ సీసాలమ్మి లక్షలు గడించాడు. సినిమా తీశాడు. విస్కీలా అయిపోయింది డబ్బు. మరో మూడు లక్షలు కావాలి వాడికి."

"మరి రాలేదే...?" చూడాలనిపించింది.

"రాత్రికి మనకు భోజనం ఏర్పాట్లు చెయ్యమని ఆర్డర్ వేశా."

అప్పటివరకూ ఏం చేద్దాం అన్నట్లు చూశాడు.

"పదరా" చక్రధరరావు లేచాడు.

"ఎక్కడికి?"

వెంటనే కోపం వచ్చింది. "వెళ్ళేముందు ఎక్కడికని అడక్కు: ఇంపాలా కారుంది. కడుపులో నల్లకుక్క పిల్లవుంది. ఏం చేస్తాం?"

సమాధానం చెప్పుకోలేకపోయాడు.


"మరో ఎర్రపిల్ల కోసం వెళ్తాం... పద..."

కదల్లేదు సుందర్రావు.

"నీతో చాలా ట్రబుల్‌గా వుందిరా, ఫాలో అయిపోవాలి మరి." కూర్చున్నాడు చక్రి. కాళ్ళెత్తి టేబుల్‌మీద పెట్టాడు. మరో సిగరెట్ లాక్కున్నాడు. "అజయసుమన అనిఒక నటీమణి. ఇంతకాలం పాపం 'వాంప్' వేషాలు వేస్తూ వచ్చింది. ఆవిడగారికి హీరోయిన్ వేషంవేసి, తొడలు కనిపించని డ్రెస్‌లో, అంటే చీరలో, చక్కగా బొట్టు పెట్టుకొని, వాలుజడ వేసుకొని హీరో గారితో డ్యూయట్ పాడాలని వుంది. అడపా తడపా రెండు రిలీజ్‌కాని చిత్రాల్లో హీరోయిన్ వేషం వేసింది. డిస్ట్రిబ్యూటర్లు డబ్బు యివ్వడం లేదు. మనంయిద్దాం."

"మన దగ్గర లేదుగా ..." సుందర్రావు ఎక్కడా కమిట్ అవ్వడంలేదు.

"మనం యివ్వం. సినిమా తీస్తాం అంతే."



'ఈమె అజయసుమన! ఏస్టార్....'

"తరవాత ?"

"అదంతా అండర్‌స్టుడ్ నీకన్నీ యిక్కడే చెప్తాలి.. పదరా..." విసురుగా వెళ్లి ఇంపాలా కారెక్కి కూర్చున్నాడు. సుందర్రావు అతన్ని అనుసరించాడు

బయట చల్లని వర్షం. కమ్మని వాసన భూమిలోంచికాదు, యిద్దరి నోట్లోంచి వస్తుంది. చిన్న ఓడలాంటి కారు, చిన్న ఇంద్రభవనంలాంటి మేడ ముందు ఆగింది

చక్రధరరావు దిగాడు. దిగడానికి భయపడ్డాడు సుందరం. "నువ్వెళ్ళిరా. నాకు భయంగావుంది"

చొక్కాపట్టుకొని యువతలకి యీడ్చుకొచ్చాడు చక్రి.

'మిస్టర్ సుందర్.. యీమె మిస్ అజయ సుమన"

'అజయ సుమన' బుగ్గలు బలిసిన పంది కొక్కుల్లా వున్నాయి. ఆమె చూపులు తుమ్మముళ్ళలా గుచ్చుకుంటున్నాయి. ఆమె చర్మంతో చెప్పులు కుట్టడంకన్నా షోకేస్ బెడ్లు అరడజను ఉత్పత్తి చేసుకోవచ్చు. ఆమె పూసుకున్న సెంటు తాగిన విస్కీకన్నా ఘాటుగావుంది టూకీగా గొప్ప బట్టలషాపు షోకేసు బొమ్మకి ఇంజక్షన్ యిచ్చి నడిపించుకొచ్చినట్లు నిల్చుంది

చక్రి కుర్రాణ్ణి పిలిచి డన్‌హిల్ సిగరెట్లు పట్టుకు రమ్మని సుందర్రావుకేసి చూశాడు. అతనికి గుర్తొచ్చి వందరూపాయల నోటిచ్చాడు.

వాళ్ళు హిందీలోనూ,అరవంలోనూమాట్లాడుకుంటున్నారు. అజయసుమనకి తెలుగు వచ్చినా అన్యభాషల్లో మాట్లాడటం ఫాషన్. ఆమాటకొస్తే పొట్టకోసినా ఇంగ్లీషు ముక్కలేదు. 'లిప్‌స్టిక్' కి బదులు 'లిప్‌టిక్' పాన్‌కేక్‌కి బదులు 'ఫాన్‌కేక్', బ్లడ్ టోస్టు 'బ్లడ్ ప్రెషరు'' 'సెట్'కి బదులు చెట్టు, ఎంబాసిడర్ కారుకి యెంబాస్లర్‌కారు మొదలైనవి పరిపాటే.

ఈలోగా కుర్రాడు సిగిరెట్లు పట్టుకొచ్చాడు.

"చిల్లర వుంచేసుకోహోయ్ నువ్వే" ఆలస్యం చెయ్యకుండా దానంచేశాడు

ఇద్దరూ లేచారు "మిస్టర్ చక్రధర్ గారికి మా ఇల్లు చూపించాలండీ, ఎప్పుడూ చూడలేదు"అంటూ లోపలికెళ్లారు. ఇల్లు తనకెందుకు చూపించకూడదో అర్థంకాలేదు.

చాలా సేపు వాళ్ళనవ్వులు, కేరింతలు వినిపించాయి. సుందరం ఆ రూమ్‌లో వున్న న్యూడ్‌ఫోటోలకేసి చూస్తూకాలక్షేపంచేశాడు

కొంతకాలానికి ఇద్దరూ వచ్చారు అతని జుట్టు చెరిగి పోలేదు. బట్టలు నలిగిపోలేదు. బుగ్గలమీద లిప్‌స్టిక్ మార్కులు లేవు. కాని కళ్ళు పీక్కుపోయాయి.

"పదరా"– పదరా సన్యాసి అన్నట్లు వినిపించింది అతనిగొంతు

కార్లో వందరూపాయలు యిచ్చేశాడు, మరి కొన్ని వందల మధ్యనుంచి ఒక నోటుమాత్రం బయటికిలాగి. ఇప్పుడు వాడి జేబునుంచి కొన్ని వేలు కనిపిస్తున్నాయి.

"డబ్బెక్కడిది ?"

"డబ్బు డబ్బును చేస్తుందిరా. అంతా బ్రెయిన్ వర్కు."

అంతా ఆశ్చర్యంగా వుంది.

పకపకా నవ్వాడు చక్రి అలగ్జాండర్ భారత దేశం బార్డర్‌లో నవ్వినట్లు!

మళ్ళీ అదే నవ్వు రాత్రి 'గేలార్డ్‌'లో అరవ ప్రొడ్యూసర్ కమ్ హోటల్ బాయ్‌గారు బిల్లు చెల్లించి బయటికి వస్తున్నప్పుడు నవ్వాడు. ఊహరి కాస్త కటువుగా వుంది, గజినీ మహమ్మద్ హైందవ సింహాసనంమీదహుక్కా తాగుతూ గుడగుడా నవ్వినట్లు.



"ఇక నామీద ఆశపెట్టుకోవద్దు నేను వేరే డైరెక్టర్ ని పెట్టుకుంటున్నాను"

వారం రోజులు అలా రకరకాల వికటాట్ట హాసాలు వినిపించాయి. ముఖ్యంగా ఒక పనీపాటాలేని పాత హీరోగారికి ఎల్డర్ బ్రదర్ వేషం యిస్తూ రీడిస్కవర్ చేస్తున్నప్పుడు నవ్వాడు రాబర్ట్ క్లైవు ఈస్టిండియా జండా పట్టుకొని గుర్రంమీద స్వారీ చేస్తూ సకిలించినట్లు!

'అతని అంచనా ప్రకారం యిరవై ముప్పై వేలు పిండి వుంటాడు'

మధ్య మళ్ళీ రెండు రోజులు చక్రిగాడు కనిపించలేదు. చెప్పకుండా చెక్కేశాడనుకున్నాడు.

"నేను మాట యిస్తే మాత్రం నా వాళ్ళెవరికీ ద్రోహం చెయ్యను." లోపలికి వస్తూ స్టేట్‌మెంట్ యిచ్చాడు.

"ఎవరన్నా వచ్చార్రా నాకోసం?" మళ్ళీ అతనే అన్నాడు.

"ఒక ముసలాయన వచ్చినట్లు గుర్తు. వుబ్బసం రోగిలా వున్నాడు. చాలా పేదవాడు. ఆయనతో నీకేంపని." విసుగ్గా సమాధానం చెప్పాడు.

షాకయ్యాడు చక్రి. ఒక నిమిషం నోట మాట రాలేదు.

"ఏమన్నాడ్రా" చాలాసేపటికి తేరుకొని అన్నాడు.

"నిన్నడిగాడు. తెలీదన్నాను. వెళ్లిపోయాడు."

చక్రి టవల్‌తో మొహం తుడుచుకొని "పదరా" అన్నాడు.

"ఎక్కడికి ?"

"చెప్తా. పాపం ఆయనొక దర్శకుడు. ఒకప్పుడు ఆయన ప్రతిభ దీవిటీలా వెలిగింది. ఆ మధ్య రెండు చిత్రాలు దెబ్బతిన్నాయి. తరవాత బుకింగ్స్ రాలేదు. గంపెడు సంసారం భార్యకి కాన్సర్. నాకివేంతెలీదు. పనిలేని బకరాగాడు కదా ఛాన్స్ యిస్తానన్నాను. సంతోషించాడు. ఒకరోజు కాస్త డబ్బు తక్కువైంది. ఒక వెయ్యి పట్టుకు రమ్మన్నాను భార్య మెళ్లో మిగిలిన సన్న గొలుసు, చిన్నపిల్ల గాజులు తాకట్టు పెట్టి నాకు తెచ్చియిచ్చాట. తరవాత తెలిసింది"

"ఇంకా ఏమన్నాపిండాలా ?"

సమాధానం చెప్పకుండా బయటికి నెట్టుకొచ్చేశాడు

ఆ దర్శకుడు ఒక గొప్ప మురికి కొంపలో వున్నాడు. చక్రధరరావును చూడగానే

**మీరూ లక్షాధి-**
**కారి కావచ్చు!**

మీ జీవితాలను సుఖసంతోషాలతో విజయవంతముగా గడపడానికి కావలసినంత డబ్బును త్వరగా, శాస్త్రీయముగా సంపాదించటానికి సులభ మార్గాలు చూపబడిన పై పుస్తకము వెల మూడు రూపాయలు మాత్రమే! మనిఆర్డరు ముందుగా పంపుతే పోస్టేజీ ఉచితము—వి పి పి. ద్వారా రూ 4-25పై.

వికాస ప్రచురణలు
హిమాయత్‌నగర్ — హైదరాబాదు — 29

**35సం॥ అనుభవం**
**వరి బీజము బుడ్డలు బీజకుబ్జు**
**మొదలగు వ్యాధులకు ఆపరేషన్**
**లేకుండా గ్యారంటిగా బాగుచేయబడును**
**రే అండ్ రావు ఆసుపత్రి**
గౌలిగూడ నయ బస్ డిపో ఎదురుగ,
రామ్ మందిర్ రోడ్, హైదరాబాద్-12 ఆ ప్ర
ఆఫీస్ ఫోన్: 42870 ఇంటి ఫోన్: 38544

**WHEN NATURE FAILS**

H New Super Height మరింతఎత్తు,పొడుగు కాగలరు (2నుండి 8అం వరకు పూచీ)

For Super Heightness

మీరు పొడుగు పెరగ దలచుకుంటే ప్రపంచప్రఖ్యాతి పొందిన మా హైటెక్స్ HYTEX ఔషధాన్ని వాడండి వయోపరిమితిలేదు స్త్రీలు, పురుషులు కూడా పుచ్చుకోవచ్చు HYTEX is a great **name and meant for popular people** వెల బుడ్డి 1 కి (20 Tabs) Rs 3-75. పోస్టేజి అదనం 3 Phails (60 Tabs) Rs. 11-25. Postage free

**SCIENCE HAS SOLVED THE PROBLEMS**

STOP GREY HAIR పిన్నవారుగా అగుపించండి. మీరు పిన్నవారైనట్లే మీకుఅనిపిస్తుంది (Feel) Unobtainable anywhere else in the world సంవత్సరాలుగా జరిపిన పరిశోధన ఫలితమైన బాల్ కాలా తేల్ BAL KALA TEL Brilliantine Hair Colour అద్భుతముగ తెల్లజుట్టును శాశ్వతంగా వేళ్ల నుంచి నల్లబడేట్లు చేస్తుంది వెల: బుడ్డి 1కి Rs 3 only. పోస్టేజి ఆదనం 3బుడ్లు Rs. 7-50 పోస్టేజి ఉచితం తల తెల్లగాగాని, రంగువేసినట్లుగాని అగుపించదు షరా ఉత్తరాలుఇంగ్లీషులో వ్రాయండి.

M/S. VICTORIA COMMERCIAL COY,
**A M W (5/75) Flat Door No 3883X,**
**Beat No. 1, Ambala Cantt-133001 (N.I.)**

# సినిమా తీస్తాన్ జాగ్రత్త!

ప్రాణం లేచివచ్చింది "వచ్చారా బాబూ... రండి ... కాఫీయా, కూల్‌డ్రింక్స్ తెప్పించమన్నారా?" అన్నాడు

మేం కూల్‌డ్రింక్స్ అంటే ఇంట్లోంచి ఏదోఒక ఎవర్ సిల్వర్ వస్తువు షరాబు ఇంటికి వెళ్తుంది.

"అక్కర్లేదు మాస్టారు. ఇక నామీద ఆశపెట్టుకోవద్దు నేను వేరే డైరెక్టర్‌ని పెట్టుకుంటున్నాను." తాఫీగా అన్నాడు చక్రి

భోరున ఏడవలేదు ఆ మహావ్యక్తి లోపల ఏడుస్తున్న కుర్రాణ్ణి కొడ్తుంది భార్య. ఆయన కళ్లముందు ఆ క్షణం 'ఆకలి' అనే మూడక్షరాలు భరతనాట్యం చేస్తుంటాయి,

"బాబూ హీరోగారు వద్దన్నారా?"

"ఆయన అనలేదు ఎందుకంటే నేను మీపేరు చెప్పలేదు కాబట్టి" లేచాడు

కిక్కురు మనలేదు; మొన్న యిచ్చిన వెయ్యి కక్కమనలేదు.

"నెక్స్ట్ పిక్చర్‌కి పెట్టుకుంటాను" సాధారణంగా ప్రొడ్యూసర్లు వాడే టెక్నికల్ టరమ్ వాడాడు

వస్తూ వస్తూ ఒక నోట్లకట్ట అతని చేతికిచ్చాడు చక్రధరరావు అందులో కనీసం అయిదువేలు వుండవచ్చు.

"ఇవ్వడం అలవాటు లేదుకదరా నీకు" అన్నాడు సుందర్రావు.

మళ్ళీ నవ్వాడు చక్రి; బ్రిటీషువాడు ఆగస్టు పదిహేను రాత్రి వెళ్ళిపోతూ నవ్వినట్టుంది "ఇదంతా ఆయన్ని ఆయన ప్రతిభని అడ్డం పెట్టుకొని లక్షలు గడించిన వాళ్ళ దగ్గర కొట్టిందేరా బాబు. ఒక రకంగా ఆయన డబ్బే" అన్నాడు.

టాక్సీలో వస్తుండగా నిజం చెప్పాలనుకున్నాడు సుందరం. "నేనొచ్చింది నిజంగా సినిమా తియ్యాలనేరా. రెండు లక్షలు తెచ్చా"

"డబ్బెక్కడిది?" చాలా కోపంగా అడిగాడు.

"పాతకొంపలన్నీ అమ్మేశాను"

"అయితే యీ డబ్బుతో కొత్త కొంప కొను."

"అలాగే...మరి నన్ను సినిమా తియ్యొద్దంటావా?"

"నా దగ్గర విద్యనేర్చుకొని నా దారికే అడ్డొస్తావా. నా బతుకు నన్ను బతకనివ్వు" నిష్కర్షగా చెప్పాడు.

సుందరం వొళ్లుమండిపోయింది

"కోప్పడకు నీకొక కొత్తదారి చెబుతాను. చెప్పినందుకు ఫీజివ్వాలి"

"ఇస్తా... ఎంత?"

"డబ్బక్కర్లేదు ఇంటికెళ్లి ఒక పదివేలు పంపమని టెలిగ్రాం యివ్వు, చాలు"

"ఏం చేస్తావ్ దాంతో?!". చాలా ఆశ్చర్యంగా చూశాడు అతనికేసి.

"ఇక్కడ ఇద్దరు బలిసిన బకరా గాళ్ళున్నారు ఒకడు ఎడిటర్. డైరెక్టర్ అవుదామని నాలుక పీక్కొని చస్తున్నాడు మరొకడు ఫోక్‌లోర్ రచయిత. మస్తుగా డబ్బు సంపాయించి వడ్డీలకు తిప్పుతున్నాడు" ఆ పై వివరాలు చెప్పలేదు

"అప్పు అడుగుతావా?"

"ట్రేడ్ సీక్రెట్స్ చెప్పేస్తే ఎలారా? సరే చెప్తా...ఎడిటర్‌ని డైరెక్టర్ చేస్తాను. ఫోక్‌లోర్ రచయితకి సోషల్ సినిమాకి మాటలు పాటలు ఛాన్స్ యిస్తాను"

"నీ సినిమా గొప్ప ఫ్లాపవుతుంది"

"నేను తీస్తేకద" మళ్ళీ నవ్వాడు. మూడోసారి మంత్రిగారు పదవీ స్వీకారం చేస్తూ విసిరేసిన దరహాసంలా నిశ్శబ్దంగా వుంది

"అవునా నేనూ రెండు లక్షలు తెచ్చుకున్నా సినిమా తియ్యాలని కాని నేను చిన్న నిర్మాతని ఇక్కడా వర్గభేదం వచ్చింది. వైటెలిఫెంట్స్ మధ్య డాంకీని నా దగ్గర డబ్బు తీసుకొని వేళకి అంటే కాల్‌షీట్ టైముకి సోకాల్డ్ స్టార్స్ వచ్చేవాళ్లుకాదు. ఛీఫ్ టెక్నీషియన్స్ అసిస్టెంట్స్‌ని పంపించేవాళ్ళు, సెట్టు వేసుకున్నా కాల్‌షీట్ యిచ్చేవాళ్లుకాదు స్టూడియో వాళ్లు పక్కన మరో పెద్ద నిర్మాతగారి షూటింగ్ వుందంటూ, అథవా షూటింగు పెట్టుకున్నా మరో పెద్ద నిర్మాత షూటింగ్ వుందంటూ సీను పూర్తి చెయ్యకుండా వెళ్లిపోయేవాళ్ళు తారలు, నానెత్తికి బురదరాసి నా ఆఫీసులో పని వున్నా లేకపోయినా కాఫీలు, టిఫిన్లు, భోజనాలు ఈ బోడిగాళ్లకి, వాళ్ళ ఫ్రెండ్స్‌కి. పైగా రికమండేషన్లు, ఈలోగా సగం సినిమా తియ్యండి చూస్తాం అన్న డిస్ట్రిబ్యూటర్లు

(46 వ పేజీ చూడండి)



'సన్నివేశం ఐపోయినా ఆ ఎక్స్‌ట్రా పిల్ల ఏడుస్తూ వుందేవిటోయ్ ?"

"తనకివ్వాల్సిన డబ్బులుగురించి సార్!"

## ★ పుస్తకాలు ★

### విద్యార్థి విప్లవం

రాధా రహీమ్ అను విద్యార్థి విప్లవం మా కార్యాలయం చేరింది. రచన: శ్రీ ఆదివిర్. 152 పేజీలు వెల 5 రూపాయలు. ప్రతులకు శ్రీ రెడ్డి వీర్రాజు, గుమ్మిలేరు—533232, (తూ. గో జిల్లా.)

### సరిహద్దులు

శ్రీ 'ముద్దంశ్రీ' రచన 'సరిహద్దులు' స్త్రీ పాత్ర లేని నాటిక మా కార్యాలయము చేరినది. 46 పేజీలు, వెల 2 రూపాయలు. ప్రతులకు శ్రీ ఉదయ సాహితి పబ్లికేషన్స్, మహంతిపురం, విజయవాడ—1.

### కాపలా వాని దీపం

శ్రీ హరీంద్రనాథ్ చటోపాధ్యాయ రచన 'కాపలా వాని దీపం' స్త్రీ పాత్ర లేని నాటిక మా కార్యాలయం చేరింది. 16 పేజీలు, వెల రూపాయి. ప్రతులకు శ్రీ ఉదయ సాహితి పబ్లికేషన్స్, మహంతి పురం, విజయవాడ—1.

### ఆధునికాంధ్ర సాహితీ నిర్మాతలు

'కళాసాహితి' వారు ప్రపంచ తెలుగు మహాసభల సంవత్సర కానుకగా వెలువరించిన ఆధునికాంధ్ర సాహితీ నిర్మాతలు (ఉపన్యాసవ్యాస సంపుటి) మా కార్యాలయం చేరింది. 'ఇందులో పదిమంది ఆధునికాంధ్ర సాహితీ నిర్మాతలపై పదిమంది ప్రముఖ సాహితీవేత్తల ఉపన్యాసాలు ఉన్నాయి. 96 పేజీలు, వెల 5రూపాయలు ప్రతులకు : 2—2—1142, నల్లకుంట, హైదరాబాదు—500044.

### నవ చేతన

కవితా సంపుటి, సంకలన కర్త : శ్రీ కందుకూరి వెంకటేశ్వర్లు. 46 పేజీలు, వెల రెండు రూపాయలు. ప్రతులకు : పాండిపని పబ్లికేషన్స్ బచ్చుపేట, మచిలీపట్నం.

# ఉత్తరాలు

### సీరియల్

జి. పరిమళాసోమేశ్వర్ గారి "అహం—అనురాగం" సీరియల్ బ్రహ్మాండంగా ఉంది. వారం, వారం ఎదురుచూసేకంటే మీ ఆఫీసుకు వచ్చేసి మొత్తం నవల చదివేస్తే బాగుండుననిపించింది.

ఎస్. నరసింహ, (ఉత్తర విజయపురి)

* * *

రచయిత్రి శ్యామల పాత్ర చేత "కులంలో ఏమున్నది ?" అని చెప్పూనే తమ కులాన్ని దాటి పిల్లను వెతుక్కునే ధైర్యం లేని పిరికిపందలు నేటి యువకులు" అని అనిపించారు. కాని ముఖ్యంగా పెండ్లిలో ప్రముఖపాత్ర వహించేది స్త్రీలే అని (అంటే తల్లి, అక్కలు మొ.) రచయిత్రికి తెలియనిది కాదనుకుంటాను. పిల్లను చూసేటప్పుడు, చక్కనిది, తమ సాంప్రదాయంలోనే కావాలనిచూస్తారు తల్లులు. అందుకని ఈ విషయంలో ఒక్క యువకులనే బాధ్యులనటం ఏమాత్రం భావ్యంకాదు. ఇది పోతే సీరియల్ బాగానే నడుస్తున్నది.

కె. వెంకటేశ్వరరావు, (హైదరాబాద్.)

* * *

చక్కని కథాగమనంలో, అందమయిన రూపాలతో, మనస్సుకు హత్తుకునే రచనతో సాగిన "అహం— అనురాగం" ముగింపు బాగుంది. "పశ్చాత్తాపంతో పరితప్తమయిన మగువకు మగని అనురాగ హృదయమే ఆలయం" అని చాటి చెప్పారు రచయిత్రిగారు. "మనిషి నీడ" పెద్ద కథ బాగుంది.

కుమారి డాక్టర్ టి అనుపమ,
టి. రుక్మాంగధరెడ్డి, జయానిలయం (మడికొండ)

* * *

ప్రేమలూ, పెళ్ళిళ్ళూ, త్యాగాలు వగయిరాలతో నడిచే నవలలతో విసుగుచెందే మాకు కాన్సరెన్నబడే తిరునాళ్ళు కథలు" మంచి రిలీఫ్ యిస్తోంది.

జొహరా ఎర్రంరాజు, వాణి, నానాజీ అండ్‌పద్మ.
(రెడ్డిపల్లి అగ్రహారం)

### కథలు

11 4 75 పత్రికలో ప్రచురింపబడిన మర పంతులు కథ కొత్త తరహాలో నడిచింది. ఇకపోతే 'ఘటన" కథలో వో లోపం ఉంది. జ్యోతి ఉరఫ్ సరోజ తండ్రి ఆంధ్రాస్, తల్లి పంజాబీ అని కథలో మొదటి పేజీలో రచయిత అంటీ చేత చెప్పించారు. తరువాత మధు తన తల్లికి జ్యోతి గురించి చెపుతూ జ్యోతి ఆంధ్రాస్ కాదని అంటాడు. ఈ కథలో ఈ లోపం మినహాయిస్తే కథ చాలా బాగుంది.

వఠంగి రవీంద్ర శ్రీనివాస్ (కొత్తగూడెం)

### ఉగాది సంచిక

18—4—75 నాటి పత్రిక (ఉగాది సంచిక) మేమూహించిన దానికంటె ఎక్కువగానె కృషిచేసి అత్యంత ఆకర్షణీయంగా రూపొందించారు కానీ ఎటొచ్చి లోపలిపేజీలకు మంచికాగితాలు వేయలేదు. ముఖచిత్రం చాలా అందంగా ఆకృతితో చూపరులకు చూడముచ్చట గొలిపేదిగా ఉంది. ఇప్పటికి మన పత్రికలో వెలువరించే ప్రతి సీరియల్స్‌లోనూ (రెంటిలో ఒకటి) తప్పక ఒక మగ రచయిత ఉండడం ఆనందకరమైన విషయం. కాని ఇప్పటి రెండు సీరియల్సు మగ రచయితలవే. త్వరలో ఒక రచయిత్రి సీరియల్ వెలువరించండి లేకుంటే అంతర్జాతీయ మహిళల సంవత్సరంలో ... ... రచయిత్రులకు కోపం వచ్చే అవకాశముంది మరి.

— కె. సూర్యనారాయణ, బి. ప్రసాదరావు
రాయగడ, (ఒరిస్సా.)

### సింపుల్

4 4 75 ఆంధ్రపత్రిక "సింపుల్ కపాడియా ముఖచిత్రం ఈ వారం, పత్రికకు ఒక హైలైట్. "రంగులవల" సీరియల్ సిన్సియర్‌గా బాగా నడుస్తుంది.

ఆర్. పద్మ, ఆర్. వాసి, ఆర్. సావిత్రి,
ఆర్. సురేష్ (నందిగామ)

## సినిమా తీస్తాన్ జాగ్రత్త !

(12వ పేజీ తరువాయి)

సన్నగా జారుకున్నారు. అంతా ఫ్యామిలి యేషన్‌రా ఫ్యామిలి యేషన్."

శూన్యంలోకి చూస్తూ కూర్చున్నాడు చక్రధరరావు.

'ఏమైనాసరే నేను సినిమా తీసి తీరాలిరా' తన నిర్ణయం తిరుగులేనిదన్నట్లు చెప్పాడు సుందరం.

"ముందు ఇల్లుకొను నయాపైసా తగలెట్టకు. ఒక పత్రికలో కొత్తవాళ్లతో పూర్తి అవుట్‌డోర్ చిత్రం ఈస్ట్‌మన్ కలర్‌లో తీస్తున్నానని న్యూస్‌యివ్వు రకరకాల యాంగిల్స్‌లో ఫోటోలు పంపమను వాళ్లే తీయించేసుకుంటారు."

సుందర్రావు జన్మ తరించిపోయింది. "అలాగే" అన్నాడు.

"కాని ఒక్కషరతు ... బాగా బలిసిన, కొవ్వెక్కిన బకరాగాళ్లను మాత్రం పట్టుకో కూటికి లేని వాడి జోలికి పోవద్దు." నవ్వాడు చక్రి.

ఆసమయంలో అతని స్నేహితుడు చక్రధరరావు కనిపించాడు! (అయిపోయింది)

Printed and Published by S. NageswaraRao at the Andhra Patrika press, MallikarjunaRao Street, Gandhinagar, Vijayawada-3. Editor. S, Radhakrishna